SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 188 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | ఆదివారం 27-09-2026

## స్థానిక సంస్థల ఎనికలకు బీజేపీ వ్యూహారచన




❖కూటమి పార్టీలతో సమన్వయం.. బలమైన అభ్యర్థుల ఎంపికపై కీలక చర్చ
❖కదిరి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశంలో యస్. విష్ణువర్ధన్ రెడ్డి
❖రాబోయే స్థానిక సంస్థల ఎనికలకు బీజేపీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు కదిరి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు.

కదిరి: రాబోయే స్థానిక సంస్థల ఎనికలకు బీజేపీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు మిగతా 2లో

➤రాష్ట్రంలో భారీ వర్షాలు, ఉత్తరాంధ్రలో వరద పరిస్థితులపై సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్.
➤ది ప్రింట్ వ్యవస్థాపకుడు శేఖర్ గుప్తా పోస్టుపై స్పందించిన చంద్రబాబు
➤పిక్సెల్స్ నుంచి పైపుల వైపు తన పాలన పయనం సాగిందన సీఎం
➤అభివృద్ధి ఫలాలు సామాన్యుడికి చేరాలనదే తన నమ్మకమని వెల్లడి
➤సమస్యల పరిష్కారం, జీవనోపాధి కల్పనే ప్రధాన ఉద్దేశమని స్పష్టీకరణ
➤దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న చివరి ఆయకట్టు రైతులకు నీరందించడమే లక్ష్యం
➤ఏపీలో తీవ్రవాయుగుండం కారణంగా గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.

## పిక్సెల్స్ అయినా, పైపులైనా..
# లక్ష్యం ఒక్కటే
'ది ప్రింట్' కథనంపై సీఎం చంద్రబాబు స్పందన



ఏపీలో తీవ్రవాయుగుండం కారణంగా గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొన్ని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మరో 24గంటల పాటు భారీ వర్షసూచన ఉన్నట్టు వాతావరణశాఖ చెబుతోంది. అయితే భారీ వర్షాలు, మిగతా 2లో

## ఎన్నికల సంఘంపై విశ్వాసం కాపాడాలి



⏩దేశంలో ప్రజాస్వామ్యం పరివర్తనం చెందాలంటే కేంద్ర ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధ వ్యవస్థలపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉండాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు.
⏩ఇటీవల ఎన్నికల సంఘం నిర్ణయాలు, ఓటర్ల జాబితాల నిర్వహణపై ఇద్దరు కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు ప్రజల్లో తీవ్ర అనుమానాలను రేకెత్తించాయని పేర్కొంటూ ఆయన ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.

దేశంలో ప్రజాస్వామ్యం పరివర్తనం చెందాలంటే కేంద్ర ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధ వ్యవస్థలపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉండాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఇటీవల ఎన్నికల మిగతా 2లో

# నను టచ్ చేస్తే జీవితాంతం బాధపడతారు

●తనను టచ్ చేయవద్దని డీఎంకేకు వారింగ్ ఇచ్చిన విజయ్
●జయలలితను స్టాలిన్ విమర్శించిన వీడియో ఇప్పటికీ వైరల్ అవుతోందన సీఎం
●అప్పుడు జయలలితకు, ఇప్పుడు టీవీకేకి డీఎంకేనే శత్రువు అని వ్యాఖ్య



తమిళనాడులో పోక్సో కేసు వ్యవహారం రాజకీయంగా మరోసారి చర్చకు వచ్చింది. గ్రానైట్ వ్యాపారి వీరమణికి సంబంధించిన పోక్సో కేసును గతంలో అధికారంలో మిగతా 2లో

## 'పండగల సీజన్‌లో బంగారం కొనొద్దు'.. ప్రధాని మోదీ విజ్ఞప్తి ఫలిస్తుందా?

●బంగారం కొనుగోళ్లు తగ్గించాలని భారతీయులకు ప్రధాని మోదీ మరోసారి పిలుపు
●విదేశీ మారక ద్రవ్యం ఆదా చేసేందుకే ఈ విజ్ఞప్తి
●పండగల సీజన్‌లో ఈ పిలుపునకు స్పందనపై ఉత్కంఠ
●వినాయక చవితికి 15 శాతం మేర తగ్గిన బంగారం అమ్మకాలు



అత్యవసరమైతే తప్ప బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతీయులకు మరోసారి విజ్ఞప్తి చేశారు. దేశ విదేశీ మారక ద్రవ్య (ఫారెక్స్) నిల్వలను కాపాడుకునేందుకు ఈ చర్య దోహదపడుతుందని ఆయన సూచించారు. త్వరలో రానున్న ధన్‌తేరస్, మిగతా 2లో

## పోలీసులు భయాన్ని కాదు భరోసా కల్పించాలి



❊రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత
❊క్రమశిక్షణ, నిజాయితీ, మానవత్వంతో విధులు నిర్వహించాలి
❊సాంకేతిక పరిజ్ఞానంతో కేసులకు సత్వర పరిష్కారం చూపాలి
❊పోలీసుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం
❊అధికారంలోకి రాగానే 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ

కడప : "పోలీసు విధుల్లో క్రమశిక్షణ, నిజాయితీ, ధైర్యం, మానవత్వం ఎంతో కీలకం. పోలీసు యూనిఫాం ప్రజలకు భరోసా కల్పించేలా పనిచేయాలి. పోలీసు- అంటే భయం కాదు.. ప్రజలకు భరోసా అనే భావన ప్రజల్లో కలిగేలా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలి" అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, వైఎస్సార్ కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత నూతన పోలీసు కానిస్టేబుళ్లకు పిలుపునిచ్చారు. బాకరాపేటలోని ఏపీఎస్పీ 11వ బెటాలియన్ మిగతా 2లో

★కేసీ నుంచి 'ఆర్యదాన్ ముహమ్మద్--2026 ఉత్తమ ప్రజా సేవకుడు' పురస్కారాని స్వీకరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి
★దానివల్ల ప్రజాస్వామ్యానికి అతిపెద్ద ముప్పు: సీఎం రేవంత్‌రెడ్డి
★దేశ విభజన యతాలకు తెరదించాలంటే రాహుల్‌ను ప్రధాని చేయాలి
★కేసీ వేణుగోపాల్ నుంచి ఆర్యదాన్ ముహమ్మద్ అవార్డు స్వీకరణ
★దేశాని కులమతాలు, ప్రాంతాలు, భాషల పేరుతో విభజించేందుకు సంఘ్ పరివార్ ప్రయతిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు.
★దేశంలో ప్రజాస్వామ్యానికి ముప్పుగా ఆ సంస్థ పరిణమించిందని దుయ్యబట్టారు.
★ఈ నేపథ్యంలో దేశంలో రెండు పరివార్‌ల మధ్య నేరుగా రాజకీయ పోరాటం కొనసాగుతోందని.. అందులో ఒకటి సంఘ్ పరివార్ అయితే.. రెండోది దేశ ఐక్యత కోసం పనిచేస్తున గాంధీ పరివార్ అని చెప్పారు.
★దేశాని రక్షించాలనా, మన స్వేచ్ఛను కాపాడుకోవాలనా, దేశ విభజన ప్రయతాలకు తెరదించాలనా యావత్ దేశమంతా గాంధీ పరివార్‌కు అండగా నిలవాలని.. రాహుల్ గాన్యదీని ప్రధానమంత్రి అయ్యేలా చూడాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## సంఘ్ పరివార్
# దేశాని విభజిస్తోంది
కేరళం పర్యటనలో ముఖ్యమంత్రి



హైదరాబాద్: దేశాని కులమతాలు, ప్రాంతాలు, భాషల పేరుతో విభజించేందుకు సంఘ్ పరివార్ ప్రయతిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యానికి ముప్పుగా ఆ సంస్థ పరిణమించిందని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో దేశంలో రెండు పరివార్‌ల మధ్య నేరుగా రాజకీయ పోరాటం కొనసాగుతోందని.. అందులో ఒకటి సంఘ్ పరివార్ అయితే.. రెండోది దేశ ఐక్యత కోసం పనిచేస్తున గాంధీ పరివార్ అని చెప్పారు. దేశాని రక్షించాలనా, మన స్వేచ్ఛను కాపాడు కోవాలనా, దేశ విభజన ప్రయతాలకు తెరదించాలనా యావత్ దేశమంతా గాంధీ పరివార్‌కు అండగా నిలవాలని.. రాహుల్ గాన్యదీని ప్రధానమంత్రి అయ్యేలా చూడాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేరళంకు చెందిన దిగ్గజ కాంగ్రెస్ నేత, దివంగత మాజీ మంత్రి ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం ఏర్పాటైన ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ మిగతా 2లో

## హైదరాబాద్ జీపీఓ స్థాయిని తగ్గించొద్దు



⌘హైదరాబాద్ జీపీఓ హోదా తగ్గింపు ప్రతిపాదనను విరమించుకోవాలని కేంద్రానికి ఒవైసీ లేఖ
⌘జీపీఓను గ్రూప్ 'ఏ' నుంచి 'బీ'కి మార్చడాని వ్యతిరేకించిన హైదరాబాద్ ఎంపీ
⌘ఇది వందేళ్ల చారిత్రక సంస్థ అని, పనిభారం అధికమని లేఖలో వెల్లడి
⌘తెలంగాణలో ఏకైక ఫిలాటెలిక్ బ్యూరో ఇక్కడే ఉందని గుర్తు చేసిన అసద్
⌘కేంద్ర మంత్రులు పెమ్మసాని, సింధియా జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

హైదరాబాద్ నగరానికి చారిత్రక వారసత్వంగా ఉన హైదరాబాద్ జనరల్ పోస్టాఫీస్ (జీపీఓ) హోదాను తగ్గించాలన ప్రతిపాదనను తాము వ్యతిరేకిస్తునట్టు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. ఈ ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని కోరుతూ కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాలకు మిగతా 2లో

## అన్నమయ్య జిల్లాలో హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టు
# రద్దు వెనుక మతలబు ఏంటి ?
గాల్లో దీపంలా రాష్ట్రంలో ప్రాజెక్టుల పరిస్థితి

●వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకర్ రెడ్డి సూటి ప్రశ్న
●తిరుపతిలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకర్ రెడ్డి
●రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సరికొత్త పారిశ్రామిక విధానం
●పగలు ప్రాజెక్టుల ప్రకటనలు, అర్ధరాత్రి రద్దు చేస్తూ జీవోలు



రాష్ట్రంలో ముందుచూపు లేకుండా ప్రాజెక్టులు ప్రకటించడం, ఆ తర్వాత వాటిని మొదలు పెట్టలేక అర్ధరాత్రి జీవోలతో హఠాత్తుగా రద్దు చేయడం కూటమి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

## ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటివరకు మూడుసార్లు రైతుబంధు ఇవ్వలేదు



రేవంత్ 'నిజాయతీ గల మోసగాడు': కేటీఆర్
'ప్యారడైజ్' సినిమాకి పోతునా: కేటీఆర్
రైతుబంధుపై ప్రభుత్వాని తప్పుబట్టిన కేటీఆర్
హామీలు అమలు కాలేదని ఆరోపణ

సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ 'నిజాయతీ గల మోసగాడు' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు పాలిచ్చే బర్రెను వదిలి తనే దునపోతును తెచ్చుకునారని అనారు.తెలంగాణ భవన్‌లో శనివారం మిగతా 2లో

## ఆధార్ కార్డుతో మద్యంషాపు
# లైసెన్సుకు అప్లై చేసుకోవచ్చు
మద్యం షాపుల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

●ఆధార్ కార్డు ఉన్నవారెవరైనా మద్యం షాపు లైసెన్స్ కోసం అప్లై చేసుకోవచ్చునని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.
●శనివారం వైజాగ్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. మద్యం షాపుల డ్రా వివరాలు వెల్లడించారు.
●అక్టోబర్ 5న డ్రా తీసి షాపుల్ని కేటాయిస్తామని పేర్కొన్నారు. కేటాయింపుల్లో ఎలాంటి అక్రమాలు జరగకుండా పర్యవేక్షిస్తున్నామన్నారు.



ఆధార్ కార్డు ఉన్నవారెవరైనా మద్యం షాపు లైసెన్స్ కోసం అప్లై చేసుకోవచ్చునని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శనివారం వైజాగ్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. మద్యం షాపుల డ్రా వివరాలు వెల్లడించారు. అక్టోబర్ 5న డ్రా తీసి షాపుల్ని కేటాయిస్తామని పేర్కొన్నారు. మిగతా 2లో

## నను టచ్ చేస్తే జీవితాంతం బాధపడతారు

ఉన డీఎంకే ప్రభుత్వం దాచిపెట్టిందంటూ తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై డీఎంకే, అనాడీఎంకే ఎందుకు మౌనం వహిస్తునాయంటూ సీఎం ప్రశించారు. మదురాంతకం ఉపఎనిక ప్రచారంలో పాల్గొన విజయ్.. ఈ కేసు గత డీఎంకే ప్రభుత్వ హయాంలోనే వెలుగులోకి వచ్చిందని, అయితే ఆ కేసును, దాని పూర్వాపరాలను ప్లాన్ ప్రకారమే దాచిపెట్టారని ఆరోపించారు. స్టాలిన్ సర్.. నోరు విప్పండి. ఈ విషయంలో అనాడీఎంకేతో పొత్తు పెట్టుకుని మౌనంగా ఉంటారా?' అంటూ ప్రశించారు. మహిళల భద్రత కోసం తామే పనిచేస్తునామని డీఎంకే చేస్తున ప్రచారాని కూడా విజయ్ విమర్శించారు. వీరమణి ఎంతోమంది యువతుల జీవితాలను నాశనం చేశారని ఆరోపిస్తూ.. ప్రస్తుతం ఆయన జైలులో ఉనప్పటికీ డీఎంకే, అనాడీఎంకే ఈ అంశంపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశల వర్షం కురిపించారు. 2025 అక్టోబర్‌లో ఓ స్వచ్ఛంద సంస్థకు గుర్తుతెలియని వ్యక్తి పెన్‌డ్రైవ్, లేఖ అందజేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అందులో ఓ బాలికపై లైంగిక దాడికి సంబంధించిన వీడియో ఉందని పేర్కొంటూ వీరమణి పేరు ప్రస్తావించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సుమారు ఐదు నెలల విచారణ అనంతరం పోలీసులు క్లోజర్ రిపోర్టు దాఖలు చేశారు. వీడియోలో కనిపిస్తున బాలికను గుర్తించలేకపోవడం, ఒరిజినల్ వీడియో లభించకపోవడం, తగిన ఆధారాలు లేకపోవడం వంటి కారణాలను అందులో పేర్కొనారు. అయితే ప్రత్యేక పోక్సో కోర్టు ఈ క్లోజర్ రిపోర్టును అంగీకరించలేదు. మరింత దర్యాప్తు చేయాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాల తర్వాత దర్యాప్తు వేగం పుంజుకుంది. వీడియోలో కనిపించిన బాలికను పోలీసులు గుర్తించి.. ఆమె వాంగ్మూలాని మేజిస్ట్రేట్ ముందు నమోదు చేశారు. ఆ తర్వాత దర్యాప్తు విస్తరించడంతో మరికొందరు బాధితులు కూడా వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటివరకు ఏడుగురికి పైగా బాధితులను గుర్తించినట్లు తాజా నివేదికలు పేర్కొంటునాయి.

## 'పండగల సీజన్‌లో బంగారం కొనొద్దు'.. ప్రధాని మోదీ విజ్ఞప్తి ఫలిస్తుందా?

దీపావళి వంటి కీలక పండగల నేపథ్యంలో ప్రధాని పిలుపునకు ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇరాన్ యుద్ధం కారణంగా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతున నేపథ్యంలో, 2026 మే నెలలో మోదీ తొలిసారి ఈ విజ్ఞప్తి చేశారు. తాజాగా సెప్టెంబర్‌లోనూ ఆయన ఇదే విషయాని గుర్తుచేశారు. భారత్ తన అవసరాలకు సంబంధించి అత్యధిక శాతం బంగారాని దిగుమతుల ద్వారానే పొందుతోంది. 2026 రెండో త్రైమాసికంలో దేశీయ సరఫరాలో 82 శాతం దిగుమతుల నుంచే లభించింది. దీనివల్ల డాలర్ల రూపంలో చెల్లింపులు పెరిగి, సుమారు 780 నుంచి 785 బిలియన్ డాలర్లుగా ఉన ఫారెక్స్ నిల్వలపై ఒత్తిడి పెరుగుతోంది. ప్రధాని విజ్ఞప్తి ప్రభావం ఇప్పటికే కొంతమేర కనిపిస్తోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అనవసర కొనుగోళ్లు తగ్గినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది వినాయక చవితి సందర్భంగా బంగారం అమ్మకాల పరిమాణం సుమారు 15 శాతం మేర తగ్గింది. వినియోగదారులు ఎక్కువగా తేలికపాటి ఆభరణాలను ఎంచుకోవడం లేదా పాత బంగారాని మార్చుకోవడం వంటి పద్ధతులకు మొగ్గు చూపుతునారు. పండగల సమయంలో బంగారం కొనుగోలు చేయడం అనేది సంప్రదాయం, భావోద్వేగాలతో ముడిపడి ఉంటుందని గ్రోత్‌వైన్ క్యాపిటల్ నిపుణుడు శుభమ్ గుప్తా అభిప్రాయపడ్డారు. ఇప్పటికే తగినంత బంగారం ఉనవారు ఈసారి లాంఛనంగా కొద్ది మొత్తంలో కొనుగోలు చేయడం మేలని ఆయన సూచించారు. కేవలం పెట్టుబడి కోసమైతే, భౌతిక బంగారానికి బదులుగా గోల్డ్ ఈటీఎఫ్‌లు లేదా గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్ ఉత్తమ ప్రత్యామాయాలని ఆయన వివరించారు. ఏదేమైనా, ప్రధాని పిలుపునకు అసలైన పరీక్ష రాబోయే పండగల సీజన్‌లోనే ఎదురుకానుంది.

## పోలీసులు భయాన్ని కాదు భరోసా కల్పించాలి

పోలీసు పరేడ్ మైదానంలో శనివారం 521 మంది నూతనంగా శిక్షణ పూర్తి చేసుకున్న పోలీసు కానిస్టేబుళ్ల దీక్షాంత్ పరేడ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత హాజరుకాగా, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ, పోలీసు వ్యవస్థకు కానిస్టేబుళ్లే వెన్నెముక అని అన్నారు. దీక్షాంత్ పరేడ్ కేవలం ఒక పరేడ్ మాత్రమే కాదని, శిక్షణార్థి నుంచి బాధ్యతాయుతమైన పోలీసు సిబ్బందిగా మారే కీలక ఘట్టమని అన్నారు. క్రమశిక్షణ, సమన్వయం, ఆత్మవిశ్వాసం, విధి పట్ల అంకితభావాన్ని చాటిన నూతన కానిస్టేబుళ్లు ఇకపై ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని దిశా నిర్దేశం చేశారు. 6,100 కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీలో అనేక అడ్డంకులను అధిగమించి నియామకాలు చేపట్టామని మంత్రి సవిత తెలిపారు. శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు ఇచ్చే నెలవారీ స్టైపెండ్‌ను రూ.4,500 నుంచి రూ.12 వేలకు పెంచామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 21 శిక్షణా కేంద్రాల్లో సుమారు 5,800 మంది కానిస్టేబుళ్లు శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు, సాంకేతిక ఆధారిత నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం వంటి కొత్త సవాళ్లు పోలీసుల ముందున్నాయని జిల్లా ఇన్చార్జి మంత్రిసవిత అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంతోపాటు కొత్త చట్టాలపై నిరంతరం అవగాహన పెంచుకోవాలని సూచించారు. కాలానుగుణంగా.. పరిణతి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అలవర్చుకోవాలన్నారు. పోలీసు యూనిఫారంలో తన బిడ్డను చూడాలని, సమాజాన్ని రక్షించడంలో తమబిడ్డ కూడా ఒక బృహత్తర బాధ్యతను నిర్వహించేలా ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. పౌరుషాలకు, ప్రేమాభిమానాలకు, ప్రాణాలకు ప్రాణాలు ఫణంగా పెట్టె స్వభావం ఉన్న ఈ రాయలసీమ గడ్డపై.. 11వ బెటాలియన్ లో ఉన్నతమైన ఆశయాలతో, ప్రజల్లో రక్షణపై విశ్వాసాన్ని నపుతున్న సమగ్రమైన దీక్షణను అందిస్తున్న పోలీసు అధికారులకు సగర్వంగా అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు.

## హైదరాబాద్ జీపీఓ స్థాయిని తగ్గించొద్దు

ఆయన శనివారం లేఖ రాశారు. హైదరాబాద్ జీపీఓను గ్రూప్ 'ఏ' నుంచి గ్రూప్ 'బీ'కి మార్చడంతో పాటు, హైదరాబాద్ సిటీ డివిజన్‌లో విలీనం చేయాలని ఇటీవల వచ్చిన ప్రతిపాదన సరికాదంటూ ఒవైసీ తన లేఖలో ప్రస్తావించారు. వందేళ్లకు పైగా చరిత్ర ఉన ఈ సంస్థ హోదాను తగ్గించడం అన్యాయమని, ఏకపక్ష నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు. జీపీఓ ఉద్యోగుల నుంచి తనకు అందిన వినతిపత్రాని కూడా ఈ లేఖకు జతపరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జీపీఓ ప్రాముఖ్యతను ఒవైసీ వివరించారు. "హైదరాబాద్ జీపీఓ అత్యధిక పనిభారం కలిగిన ముఖ్యమైన సంస్థ. హైదరాబాద్ హెడ్ పోస్టాఫీస్ పరిధిలోని మొత్తం మెయిల్ కార్యకలాపాల్లో జీపీఓ వాటా గణనీయంగా ఉంది. దీని డెలివరీ పరిధి కూడా నిరంతరం విస్తరిస్తోంది. అంతేకాకుండా, తెలంగాణ రాష్ట్రంలో ఏకైక ఫిలాటెలిక్ బ్యూరో (తపాలా స్టాంపుల సేకరణ, పోస్టల్ చరిత్ర పరిశోధన) ఇక్కడే ఉంది" అని ఆయన పేర్కొనారు. తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన ఈ చారిత్రక సంస్థకు మహానగరంలో ఎంతో ప్రాధాన్యత ఉందని, లక్షలాది మందికి తపాలా సేవలు అందిస్తోందని ఒవైసీ గుర్తుచేశారు. ప్రజల ప్రయోజనాలను, సంస్థ వారసత్వ గుర్తింపును దృష్టిలో ఉంచుకుని, కేంద్ర మంత్రులు ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జీపీఓ హోదా తగ్గింపు, విలీనం ప్రతిపాదనలను రద్దు చేసి, చీఫ్ పోస్ట్‌మాస్టర్ ఆధ్వర్యంలో స్వతంత్ర గ్రూప్ 'ఏ' సంస్థగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## స్థానిక సంస్థల ఎనికలకు బీజేపీ వ్యూహరచన

కదిరి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ నాయకులు, బీజేపీ ఆల్ సెల్ జాతీయ కో-కోఆర్డినేటర్ యస్. విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎనికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, క్షేత్రస్థాయిలో పార్టీ బలాబలాలు, నాయకుల అభిప్రాయాలు, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ప్రతి గ్రామం, మండలంలో పార్టీకి అనుకూల పరిస్థితులను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ రూపొందిం చడంపై నేతలు దృష్టి సారించారు. కూటమి పార్టీలతో సమన్వయంతో ఎనికలను ఎదుర్కొనే అంశం సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చింది. స్థానిక పరిస్థితులు, సామాజిక సమీకరణాలు, పార్టీ బలాని పరిగణనలోకి తీసుకుని పోటీ చేసే స్థానాలపై ప్రణాళిక రూపొందించాలని నాయకులు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా ప్రజల్లో మంచి పేరు, పార్టీ పట్ల నిబద్ధత, క్షేత్రస్థాయిలో ప్రజలతో సత్సంబంధాలు ఉన సమర్థులైన అభ్యర్థులను గుర్తించి ఎంపిక చేయాలని నిర్ణయించారు. అభ్యర్థుల ఎంపికలో పార్టీ శ్రేణుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా యస్. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎనికలు పార్టీకి అత్యంత కీలకమని, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కూటమి పార్టీలతో సమన్వయం చేసుకుంటూ, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమర్థవంతమైన ఎనికల వ్యూహాని అమలు చేయాలని అనారు.

## ఎన్నికల సంఘంపై విశ్వాసం కాపాడాలి

సంఘం నిర్ణయాలు, ఓటర్ల జాబితాల నిర్వహణపై ఇద్దరు కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు ప్రజల్లో తీవ్ర అనుమానాలను రేకెత్తించాయని పేర్కొంటూ ఆయన ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల్లో ఉన్న భయాలను తొలగించాలని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. "గతంలో మేము మద్దతు తెలిపిన 'కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం-2023'ని ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో పునఃపరిశీలించాలి. ప్రధాని, ప్రతిపక్ష నేతతో పాటు భారత ప్రధాన న్యాయమూర్తి (జజీ×) సభ్యులుగా ఉండే ముగ్గురు సభ్యుల నిష్పాక్షిక కమిటీ ద్వారానే కమిషనర్లను నియమించేలా చట్టసవరణ తీసుకురావాలి. పరీక్ష రాసే విద్యార్థే ఎగ్జామినర్‌ను ఎంచుకునే విధానం ఎంత నిజాయితీగా ఉన్నా ఆరోపణలకు తావిస్తుంది. కాబట్టి తటస్థ వ్యవస్థ ద్వారా నియామకాలు చేపడితేనే ఈసీపై ప్రజల్లో గౌరవం, విశ్వాసం పునరుద్ధరించబడతాయి" అని జగన్ స్పష్టం చేశారు. కేవలం ప్రత్యారోపణలు చేసుకోవడం కాకుండా, ఈసీ కమిషనర్లు వ్యక్తంచేసిన అభ్యంతరాలేమిటి, వాటిపై తీసుకున్న చర్యలేమిటి, ఓటర్ల పేర్ల చేర్పులు-తొలగింపుల ప్రక్రియ ఎంత పారదర్శకంగా జరిగిందనే విషయాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకత ఉండటమే కాకుండా, అది స్పష్టంగా కనిపిస్తూ ఉండాలని అభిప్రాయపడ్డారు.

# సంఘ్ పరివార్ దేశాని విభజిస్తోంది

తనకు ప్రకటించిన ఆర్యదాన్ ముహమ్మద్--2026 ఉత్తమ ప్రజా సేవకుడు పురస్కారాని స్వీకరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కేరళం వెళ్లారు. నీలంబూర్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా రేవంత్‌రెడ్డి ఈ పురస్కారాని స్వీకరించారు. రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున కార్యక్రమాలతోపాటు రేవంత్‌రెడ్డి నాయకత్వం, ప్రజాస్వామ్య విలువలపై ఆయన నిబద్ధతకు గుర్తింపుగా ఈ పురస్కారాని ప్రదానం చేశారు. అవార్డు కింద రూ. లక్ష నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందించారు.

అవార్డు అందుకోవడం గౌరవంగా ఉంది

ఈ పురస్కారం అందుకున అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్యదాన్ ముహమ్మద్ సేవలను స్మరించుకునారు. ఐదు దశాబ్దాలకుపైగా కాంగ్రెస్ కోసం పనిచేసిన ఆర్యదాన్ ముహమ్మద్ కేరళం రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకునారని చెప్పారు. ఆయన పేరిట ఏర్పాటు చేసిన అవార్డును అందుకోవడం ఎంతో గౌరవంగా ఉందనారు. కేరళం వెలుపల నుంచి ఈ పురస్కారానికి ఎంపికైన తొలి వ్యక్తిగా నిలవడం మరింత ప్రత్యేకమని చెప్పారు. స్వేచ్ఛ, లౌకికవాదం, రాజ్యాంగ విలువలను కాపాడటమే ఆర్యదాన్ ముహమ్మద్‌కు ఇచ్చే నిజమైన నివాళి అవుతుందనారు. ఈ ఏడాది కేరళం అసెంబ్లీ ఎనికల్లో కాంగ్రెస్ సాధించిన విజయం కొత్త రాజకీయ గాలికి నాంది పలికిందని.. కేరళం నుంచి మొదలైన ఈ రాజకీయ గాలి దేశమంతా తుపానుగా మారాలని రేవంత్ పిలుపునిచ్చారు.

ఓటు హక్కును కాపాడాలి

దేశంలో ఓట్ల దొంగతనం, పార్టీల దొంగతనం, ఎనికల గుర్తుల దొంగతనం, నిధుల దొంగతనం జరుగుతునాయంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై రేవంత్‌రెడ్డి పరోక్షంగా విమర్శలు చేశారు. యువత భవిష్యత్తును దెబ్బతీసే ప్రయతాలు జరుగుతునాయని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి పునాదిగా ఉన ఓటు హక్కును కాపాడుకోవాల్సిన అవసరం ఉందనారు. తనకంటూ వ్యక్తిగత రాజకీయ ఆశలేవీ లేవన రేవంత్‌రెడ్డి.. రాహుల్ గాన్ధీని ప్రధానిగా చూడటమే తన ముందున ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. రాహుల్ గాన్ధీ, ప్రియాంకా గాంధీ కేరళ నుంచి పార్లమెంట్‌కు ఎనిక కావడం తనకు ఈ రాష్ట్రంతో మరింత అనుబంధాని కలి?పంచిందనారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ ముహమ్మద్-2026' అవార్డును స్వీకరించారు. కేరళం రాష్ట్రంలోని నిలంబూర్‌లో ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి ఈ అవార్డును అందుకునారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్యదాన్ ముహమ్మద్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తునానని అనారు. ఎంపిక చేసిన జ్యూరీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుకు కేరళం వెలుపల నుంచి ఎంపికైన తొలి వ్యక్తిని కావడం మరింత గౌరవంగా భావిస్తునానని పేర్కొనారు. "నేను కేరళం వచ్చిన ప్రతిసారి ఎంతో ఆత్మీయ స్వాగతం లభించింది. రాహుల్ గాంధీ నాయకత్వంలో సాగిన భారత్ జోడో యాత్ర కోసం ఇక్కడికి వచ్చాను. అసెంబ్లీ ఎనికల సమయంలో కూడా ఇక్కడికి వచ్చాను. కేరళం నాకు ఎంతో ఆత్మీయమైనది. కేరళం ప్రజలు లౌకికవాదానికి కట్టుబడి ఉనందుకు కృతజ్ఞతలు. ఆర్యదాన్ ముహమ్మద్ ఒక గొప్ప రాజకీయ నాయకుడు. ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించారు. పలువురు ముఖ్యమంత్రుల వద్ద నాలుగుసార్లు మంత్రిగా పనిచేశారు. కేరళం రాజకీయాల్లో ఆయన ఒక చాణక్యుడిలా ఉండేవారు" అని రేవంత్ రెడ్డి పేర్కొనారు. ఆర్యదాన్ ముహమ్మద్ నిలంబూర్, కేరళంలో కాంగ్రెస్ పార్టీకి ఒక మహావృక్షంలా ఉండేవారని గుర్తుచేశారు. ఆయన తన జీవితమంతా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడారని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆర్యదాన్ స్ఫూర్తితో మనమంతా కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొనారు. ఈ కార్యక్రమంలో ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ చైర్మన్ ఆర్యదాన్ షౌకత్, కేరళం మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొనారు. గ్రోత్ ఫౌండేషన్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్‌ఎస్‌టీ) వైస్ చైర్మన్ ఎస్.పి. టక్కర్, ఆర్థిక, ప్రణాళిక శాఖల ఉన్నతాధికారులు ఈ భేటీకి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికా సంఘం (టీఎస్‌డీపీఎస్)ను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.

# పిక్సెల్స్ అయినా, పైపులైనా.. లక్ష్యం ఒక్కటే:

ఉత్తరాంధ్ర వరదలపై సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముంపు ప్రాంతాల్లో తీసుకుంటున్న పునరావాస చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఐదు రోజులుగా వర్షాల కారణంగా చేపలవేటకు వెళ్లలేకపోయిన మత్స్యకారుల కుటుంబాలకు 50 కేజీల బియ్యం అందజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రకాశం బ్యారేజీ ఎగువ, దిగువన మరో రెండు బ్యారేజీల ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. రెండు బ్యారేజీల నిర్మాణానికి కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. పలు జిల్లాల్లో నివాస ప్రాంతాలు జలమయం కావడం, పంటల మునకపై సీఎస్ సాయిప్రసాద్ సహా ఉనతాధికారులతో సీఎం సమీక్ష. ముంపునకు గురైన ప్రాంతాల్లో పునరావాస చర్యలను సీఎం చంద్రబాబుకు వివరించిన అధికారులు. గత 5 రోజులుగా సముద్రంపై వేటకు వెళ్ల లేకపోయిన మత్సకార కుటుంబాలకు ఉచితంగా 50 కేజీల బియ్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశంఉత్తరాంధ్రలో నదీ ప్రవాహాలు, ముంపు పరిస్థితిని సీఎం దృష్టికి తెచ్చిన మంత్రి అచ్చెనాయుడు ఆయా జిల్లాల్లో రిజర్వాయర్లలో నీటి ప్రవాహాలను వివరించిన ఇరిగేషన్ అధికారులు. లిఫ్ట్ పనులు పూర్తి చేసి వంశధార నీటిని హీర మండలం రిజర్వాయర్లోకి తరలించాన ముఖ్యమంత్రి. పలు జిల్లాల్లో రిజర్వాయర్లను నింపేదుకు తీసుకున చర్యలపై అధికారులతో మాట్లాడిన సీఎంకృష్ణానదిలో పైనుంచి ప్రవాహాలు లేవని... స్థానికంగా వస్తున వరదతో ప్రకాశం బ్యారేజ్ వద్ద నీళ్లు పెరిగాయని తెలిపిన అధికారులు. స్థానికంగా వస్తున వరదను పూర్తి స్థాయిలో నిల్వచేసుకునేందుకు పులిచింతల దిగువన, ప్రకాశం బ్యారేజ్ కు ఎగువన బ్యారేజ్ నిర్మాణం అవసరమన ముఖ్యమంత్రి చంద్రబాబు. ప్రకాశం బ్యారేజీకి ఎగువన, ప్రకాశం దిగువన రెండు బ్యారేజ్ లు కట్టేందుకు గతంలో చేసిన ప్రతిపాదనలను ముందుకు తీసుకువెళ్లాలని అధికారులకు సీఎం సూచన. ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణంపై కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలన ముఖ్యమంత్రి. అయితే, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో వ్యవసాయ రంగం, సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించడం ద్వారా గ్రామీణ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ఆయన ప్రయతిస్తునారని రాజకీయ విశ్లేషకులు భావిస్తునారు. తన పాలనా ప్రాధాన్యతలు కాలానికి అనుగుణంగా మారతాయే తప్ప, ప్రజలకు సేవ చేయాలనే అసలు లక్ష్యం మాత్రం మారదని చంద్రబాబు తన స్పందన ద్వారా స్పష్టం చేశారు. పేదలకు పట్టాభిషేకంలో భాగంగా మరో ప్రతిష్ఠాత్మక ఘట్టానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. విజయవాడలో దశాబ్దాల క్రితం ఇచ్చిన ఎన్టీఆర్ పట్టాలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ క్రమబద్ధీకరణ పట్టాలను సీఎం పంపిణీ చేయనున్నారు. ప్రతి ఎన్నికలోనూ విజయవాడలో ప్రధాన ఎన్నికల అజెండాగా మిగిలిపోతున్న ఇళ్ల పట్టాల సమస్యకు కూటమి సర్కార్ శాశ్వత పరిష్కారం చూపుతోంది. ఇటీవలే విశాఖలో పండుగ వాతావరణంలో రూ.8874 కోట్ల విలువైన భూమిపై 28,445 కుటుంబాలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ క్రమబద్ధీకరణ పట్టాలను లబ్ధిదారులకు సీఎం అందించిన విషయం తెలిసిందే. ఇప్పుడు విజయవాడలో రూ.9800 కోట్ల విలువైన భూమిపై 24,057 కుటుంబాలకు రెగ్యులరైజేషన్ పట్టాలను పంపిణీ చేయనున్నారు. ఒక్కో కుటుంబానికి రమారమి రూ.40-45 లక్షలకు వరకు లబ్ది చేకూర్చేలా క్రమబద్ధీకరణ పట్టాలను ఇవ్వనున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాలు, కృష్ణా జిల్లా పరిధిలోని గన్నవరం నియోజవర్గం పరిధిలోని మొత్తం 8 నియోజకవర్గాల్లోని 15 మండలాల్లో సంపూర్ణ హక్కులతో ఈ పట్టలను అందజేస్తారు. విజయవాడ తూర్పు, విజయవాడ పశ్చిమం, విజయవాడ సెంట్రల్, గన్నవరం, జగ్గయ్యపేట, మైలవరం, నందిగామ, తిరువూరు నియోజకవర్గాల్లోని లబ్ధిదారులకు, అలాగే విజయవాడ నగరంలోని 3 నియోజకవర్గాల పరిధిలోని కొండలపై నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలను అందిస్తూ లబ్ధిదారుల కలలను సీఎం చంద్రబాబు సాకారం చేయనున్నారు. క్రమబద్ధీకరణ పట్టాలిస్తే తమ ఇళ్లకు శాశ్వత భద్రత, భవిష్యత్తుకు భరోసా ఉంటుందని దశాబ్దాలుగా కొండ ప్రాంత నివాసితులు డిమాండ్ చేస్తోన్న విషయం విదితమే. ఇటీవల జరిగిన జిల్లా ప్రజా ప్రతినిధుల సమావేశంలోనూ ఇళ్ల పట్టాల రెగ్యులరైజేషన్‌పై ఎన్టీఆర్ జిల్లా ప్రజా ప్రతినిధులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. దశాబ్దాల కలను నిజం చేస్తూ 617 ఎకరాల్లోని 29.86 లక్షల చదరపు గజాల స్థలంపై సంపూర్ణ హక్కులను ప్రభుత్వం కల్పించనుంది. పేద, మధ్య తరగతి కుటుంబాలకు సంపూర్ణ హక్కు కల్పిస్తూ రెగ్యులరైజేషన్ పట్టాలిస్తున్న భూముల మార్కెట్ విలువ సుమారు రూ. 24,297 కోట్లుగా ఉంటుందని అంచనా. సంపూర్ణ హక్కులు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం పంపిణీ చేయబోతోన్న పట్టాల ద్వారా బీసీలు 12093, ఓసీలు 6130, ఎస్సీలు 4546, ముస్లిం బీసీలు 955, ఎస్టీలు 333 కుటుంబాలకు లబ్ధిచూకూరనుంది.

నియోజకవర్గాల వారీగా లబ్ధిదారుల సంఖ్య:

- విజయవాడ (తూర్పు) - 7990
- విజయవాడ (పశ్చిమం) - 7465
- విజయవాడ (సెంట్రల్) - 5815
- గన్నవరం - 602
- జగ్గయ్యపేట - 1135
- మైలవరం - 981
- నందిగామ - 54
- తిరువూరు - 15

## అన్నమయ్య జిల్లాలో హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టు రద్దు వెనుక మతలబు ఏంటి

అన్నమయ్య జిల్లా నందలూరు మండలంలోని మూడు గ్రామాల పరిధిలో 18 నెలల క్రితం ప్రతిపాదించిన పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టును అర్థాంతరంగా రద్దు చేస్తూ జీవో ఇవ్వడం ఏంటని భూమన ప్రశ్నించారు. అప్పట్లో పర్యావరణహిత ప్రాజెక్టుగా దీన్ని చెప్పుకున్న సీఎం చంద్రబాబు.. ఇప్పుడు మాత్రం అదే పర్యావరణ సమస్యల పేరు చెప్పి రద్దు చేయడం వెనుక కుట్ర దాగుందన్నారు. ఆ మతలబు ఏంటో బయటపెట్టాలని భూమన కరుణాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్త పారిశ్రామిక విధానం తెచ్చినట్లు కనిపిస్తోంది. ఆర్భాటంగా పరిశ్రమ వస్తుందని ఓ ప్రకటన ఇవ్వడం, చివరికి రద్దు చేయడం టీడీపీ ప్రభుత్వ కొత్త పెట్టుబడి విధానంలా కనిపిస్తోంది. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఎప్పుడూ, ఎక్కడా లేని విధంగా ఈ కొత్త విధానాన్ని చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తోంది. సరిగ్గా 18 నెలల క్రితం ఈ ప్రభుత్వం.. 10,300 కోట్ల తో అన్నమయ్య జిల్లా నందలూరు మండలం చింతకుంట పాలెం, మంటపం పల్లె, కొమ్మూరు గ్రామాల్లో పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నట్లు గతేడాది ఫిబ్రవరి 7న జీవో ఇచ్చింది. దీని ద్వారా దాదాపు 3 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని, పర్యావరణ సహిత విద్యుత్ ఉత్పత్తి చేస్తామని ప్రకటించింది. కానీ నిన్న అర్ధరాత్రి ఈ ప్రాజెక్టును రద్దు చేస్తున్నట్లు ఓ జీవో విడుదల చేసింది. అంటే 10, 300 కోట్ల ప్రతిపాదిత ప్రాజెక్టును రద్దు చేస్తూ అర్ధరాత్రి 2 గంటలకు చీకటి జీవో ఇచ్చారు. గతంలో మొదటి జీవో ఇచ్చినప్పుడు రాయలసీమకు తలమానికమని చెప్పిన ప్రభుత్వం.. ఇప్పుడు మాత్రం అర్ధరాత్రి ఈ ప్రాజెక్టును మాయం చేసింది. పర్యావరణ సమస్యలు ఉన్నాయి, టైగర్ జోన్ సున్నిత ప్రాంతం కాబట్టి సమస్యలు ఉన్నాయని చెప్పి ఇప్పుడు ఈ ప్రాజెక్టు రద్దు చేశారు. కుందేళ్లు కూడా తిరగని చిట్టడవి, తొండలు, పావురాళ్లకు ఆవాసమైన ప్రాంతంలో ఈ ప్రాజెక్టు ఉంది. అనుమతులు ఇచ్చినప్పుడు ఈ ప్రాజెక్టు పర్యావరణ సమతౌల్యం దెబ్బతీస్తోందని తెలియదా ? పోలవరం, శ్రీశైలం, భాక్రా నంగల్ వంటి ప్రాజెక్టులే అన్ని అనుమతులతో నిర్మించారు. కానీ పర్యావరణ సమతౌల్యత లేదని తెలిసినా ప్రాజెక్టు మొదలుపెట్టి చివరికి రద్దు చేసింది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సృష్టికర్త లోకేష్ పాలసీల వల్ల రాష్ట్రానికి నష్టమే జరుగుతోంది, వారి విధానాల వల్ల రాష్ట్రం నుంచి కంపెనీలు తరలిపోతున్నాయి. ఈ ఏడాది జూన్, జూలైలో టాటా ఇంగాట్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్టు ఒడిశాకు తరలిపోయింది. వెబ్ సోల్ అనే కంపెనీ పశ్చిమ బెంగాల్ కు తరలిపోయింది. ఇంకా ఎన్నో కంపెనీలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. మీ అనాలోచిత నిర్ణయాల వల్లే కంపెనీలు ఇతర రాష్ట్రాలు తరలిపోతున్నాయి. ఇవన్నీ మీ కమిషన్లకు భయపడి తరలిపోతున్నాయా లేక ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా తేలాల్సి ఉంది. విశాఖలో జరిగిన పార్ట్ నర్ షిప్ సమ్మిట్ లో పత్రికా ప్రకటనలు, రీల్స్ కోసమే పనికొస్తున్నాయే తప్ప ఆచరణలో ఏ భారీ ప్రాజెక్టూ రావడం లేదు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుల ఆకర్షణ కోసమంటూ లోకేష్ విదేశాల్లో తిరగడం, భారీ ప్రాజెక్టులు తరలివస్తున్నాయని చెప్పడం చూస్తున్నాం. కానీ అన్నమయ్య జిల్లాలో గతంలో తెస్తామని చెప్పిన పంప్డ్ హైడ్రో ప్రాజెక్టును ఎందుకు రద్దు చేశారో అసలు కారణాలు చెప్పాలి. ఇది దేశంలోనే గొప్ప ప్రాజెక్టు, 3 వేల ఉద్యోగాలు తెస్తామని గొప్పలు చెప్పి ఇప్పుడు ఎందుకు రద్దు చేయాల్సి వచ్చింది. అంటే ప్రాజెక్టు ప్రకటనకు ముందుగా పూర్తి వివరాలు ప్రజల ముందు పెట్టాలన్న ఇంగితం మీకు లేకుండా పోతోంది.

# ఆధార్ కార్డుతో మద్యంషాపు లైసెన్సుకు అప్లై చేసుకోవచ్చు

కేటాయింపుల్లో ఎలాంటి అక్రమాలు జరగకుండా పర్యవేక్షిస్తున్నామన్నారు. మద్యాన్ని కల్తీ చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలని ప్రయత్నించినవారిపై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని, ఎక్సైజ్ సురక్షా యాప్ లో మద్యం బాటిల్ ను స్కాన్ చేసి.. దాని పూర్తి వివరాలు తెలుసుకోవచ్చునన్నారు. వైసీపీ హయాంలో మద్యం పాలసీని పూర్తిగా అవినీతిమయం చేశారని ఆరోపించిన మంత్రి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 80 శాతం కొత్త బ్రాండ్లను తీసుకొచ్చామని తెలిపారు. ఆల్కహాల్ తక్కువగా ఉండే మద్యాన్ని ప్రమోట్ చేయాలని సీఎం చంద్రబాబు సూచించారని, దానిపైనే దృష్టి సారించామని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో కొత్త మద్యం పాలసీని తీసుకువచ్చామని, ఇకపై కల్తీలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సిండికేట్లు లేకుండా చేస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మద్యం షాపుల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారని తెలిపారు. శనివారం విశాఖపట్నంలో ఉత్తరాంధ్ర ఎక్సైజ్ శాఖ అధికారులతో మంత్రి కొల్లు రవీంద్ర సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పర్మిట్ రూమ్స్‌కు అనుమతి ఇస్తున్నామని తెలిపారు. అన్‌ఆథరైజ్ షాపులను అనుమతించమని పేర్కొన్నారు. మద్యం షాపులన్నీ ట్రాకింగ్ మెథడ్‌లో పంపిణీ చేస్తామని అన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ గతంలో ఆరోపణలు చేశారని.. ఈ నేపథ్యంలో సురక్ష యాప్ ద్వారా ట్రాక్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. గతంలో పాలసీ మొత్తం అవినీతిమయమని అన్నారు. టాప్ బ్రాండ్స్ మాత్రం అనుమతి ఇస్తున్నామని చెప్పారు. ప్రజల ఆరోగ్యమే తమకు ముఖ్యమని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. 3,562 మద్యం షాపులకు టెండర్స్ పిలిచామని చెప్పారు. 2,929 మద్యం షాపులు రెన్యువల్ చేసుకున్నారని అన్నారు. 804 షాపులు నోటిఫై చేస్తున్నామని వివరించారు. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు అప్లికేషన్స్ స్వీకరిస్తామని తెలిపారు. అక్టోబర్ 5వ తేదీన డ్రా తీస్తామని పేర్కొన్నారు. 2014 - 19లో టీడీపీ ప్రభుత్వం మద్యం విధానంలో మంచి పాలసీ చేశామని గుర్తు చేశారు. అయితే 2019 -24 మధ్య ఏమీ జరిగిందో అందరూ చూశారని అన్నారు. పాత షాపుల గడువు ముగియడటంతో మళ్లీ మద్యం నూతన విధానం తీసుకొచ్చామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఒక షాపునకు నాలుగు కంటే తక్కువ అప్లికేషన్లు వస్తే ఆటోమేటిక్‌గా రద్దు అవుతుందని ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేశ్ కుమార్ మీనా వెల్లడించారు. ఎక్సైజ్ కొత్త పాలసీని కేబినెట్ ప్రతిపాదించిందని గుర్తు చేశారు. కొన్ని షాపులు రెన్యువల్ చేశామని.. కానీ మిగిలిన వాటికి టెండర్స్ పిలిచామని చెప్పారు. మద్యం షాపు కోసం దరఖాస్తు చేసుకునే అప్లికేషన్ ఫీజు రూ.3 లక్షలు పెట్టామన్నారు. అక్టోబర్ 5వ తేదీన జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డ్రా తీస్తామని ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. కొనుగోలు, రవాణా, మిల్లింగ్ ప్రక్రియకు సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,619 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. సేకరణ ప్రక్రియ కోసం 24 వేల మంది సిబ్బందిని నియమించగా, కల్లాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించేందుకు 31 వేల వాహనాలను అందుబాటులో ఉంచనున్నట్టు వెల్లడించారు. ఈసారి రైతులకు రవాణా ఖర్చులు కూడా చెల్లించేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా పంట దిగుబడులు, తద్వారా ధాన్యం సేకరణ అంచనాలు తగ్గినట్లు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అయినప్పటికీ, రైతుల వద్ద ధాన్యం నిల్వ ఉండకుండా సకాలంలో కొనుగోలు చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటివరకు మూడుసార్లు రైతుబంధు ఇవ్వలేదు

మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. సత్తూరి యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ ప్రజల తీర్పును గౌరవించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారని కేటీఆర్ అనారు. మూడేళ్లుగా కేసీఆర్ ప్రజల్లోకి రాకపోయినా గల్లీ గల్లీలో ఆయన పాటలు వినిపిస్తునాయని పేర్కొనారు. కేసీఆర్ హయాంలో రైతులు నాట్లు వేసే సమయానికే రైతుబంధు డబ్బులు ఖాతాల్లో పడేవని కేటీఆర్ చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటివరకు మూడుసార్లు రైతుబంధు ఇవ్వలేదని ఆరోపించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలతో పాటు హామీలనీ అమలు చేస్తామని చెప్పి ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేదని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని భావించారని కేటీఆర్ అనారు. కానీ పరిస్థితి 'అన వస్త్రానికి పోతే ఉన వస్త్రం పోయినట్లు' తయారైందని వ్యాఖ్యానించారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించిన నాయకుడు కనిపించకుండా పోయారని ఎద్దేవా చేశారు. 2028 ఎనికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 28 నుంచి చేపట్టే పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. చాలా కాలం తర్వాత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ థియేటర్‌లో సినిమా చూడనునారు. నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్లో తెరకెక్కిన లేటెస్ట్ సెన్సేషనల్ మూవీ 'ది ప్యారడైజ్'ను శనివారం రాత్రి వీక్షించబోతునట్లు ఆయన స్వయంగా వెల్లడించారు. నాని తనకు ఇష్టమైన నటుల్లో ఒకరని పేర్కొనారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా ద్వారా ఈ విషయాని పంచుకునారు. సినిమా విజయం సాధించిన నేపథ్యంలో చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. గోదావరిఖని బ్యాక్‌డ్రాప్‌లో రూపుదిద్దుకున ఈ చిత్రంలో కేటీఆర్ థియేటర్‌కు వెళ్లడానికి కేవలం సినిమాపై ఉన ఇష్టమే కాకుండా, మరొక ప్రధాన కారణం కూడా ఉందనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఈ సినిమాలో ప్రియదర్శి పోషించిన 'ఎమ్మెల్యే శంకరన' పాత్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పోకడలను, ఆయన శైలిని పోలి ఉందనే టాక్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. కథను కీలక మలుపు తిప్పే ఈ పాత్ర చుట్టూనే గత కొని రోజులుగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతుండటంతో.. కేటీఆర్ ఈ సినిమాను స్వయంగా చూసేందుకు సిద్ధమవడం ప్రస్తుతం ప్రాధాన్యత సంతరించుకుంది. రిజర్వాయర్లను నింపాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. ఈ మేరకు శుక్రవారం లేఖను రాశారు. ఇప్పటికైనా కళ్లు తెరచి , చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం లేదని పేర్కొన్నారు.

# రాయలసీమ బంజారా లంబాడీ కుటుంబాలకు నెలకు రూ.10 వేల ఆర్థిక సాయం ఇవ్వాలి

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలి

### లంబాడీ హక్కుల పోరాట సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కైలాస్ నాయక్



**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 26, (సీమకిరణం న్యూస్) :** ఎల్‌నినో ప్రభావంతో రాయలసీమ ప్రాంతంలోని లంబాడీ సుగాలి తండాలు తీవ్ర కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని, ఆయా తండాల్లోని బంజారా లంబాడీ కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెలకు రూ.10,000 చొప్పున ఆర్థిక సహాయం అందించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కైలాస్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయలసీమలోని పలు లంబాడీ తండాల్లో కరువు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. పంట పొలాల్లోని బోర్లు ఎండిపోవడంతో వ్యవసాయం దెబ్బతిన్నదని, పలు ప్రాంతాల్లో మంచినీటి సదుపాయం కూడా ఇబ్బందికరంగా మారిందని పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో లంబాడీ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాయలసీమలో నివసిస్తున్న ప్రతి బంజారా లంబాడీ కుటుంబానికి నెలకు రూ.10,000 చొప్పున తక్షణ ఆర్థిక సాయం అందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. లంబాడీల హక్కుల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని కైలాస్ నాయక్ స్పష్టం చేశారు. లంబాడీ గిరిజనుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోతే రాబోయే ఎన్నికల్లో తమ ప్రజాబలాన్ని చూపిస్తామని ఆయన హెచ్చరించారు. రాయలసీమ లంబాడీ కుటుంబాల పరిస్థితిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, వారికి ఆర్థిక భరోసా కల్పించాలని కైలాస్ నాయక్ డిమాండ్ చేశారు.

# కర్నూలులో ఘనంగా సూపర్‌స్టార్ కృష్ణ కాంస్య విగ్రహావిష్కరణ

### సేవా కార్యక్రమాలతో అభిమానాన్ని చాటుకోవాలి : మంత్రి టీజీ భరత్



**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 26, (సీమకిరణం న్యూస్):** తెలుగు చలనచిత్ర దిగ్గజం, నటశేఖర సూపర్‌స్టార్ కృష్ణ కాంస్య విగ్రహాన్ని కర్నూలు నగరంలో ఘనంగా ఆవిష్కరించారు. నగరంలోని గాంధీనగర్ సర్కిల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ విగ్రహాన్ని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ సూపర్‌స్టార్ కృష్ణ సినీ ప్రస్థానాన్ని, ఆయన వ్యక్తిత్వాన్ని వేనోళ్ల కొనియాడారు. కృష్ణ గారు ఎంతో క్రమశిక్షణ కలిగిన గొప్ప నటుడని, తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో 350కి పైగా చిత్రాల్లో నటించి యావత్ తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని ప్రశంసించారు. అలాంటి మహోన్నత నటుడి విగ్రహాన్ని కర్నూలు నగరంలో ఏర్పాటు చేయడం, దానిని తాను ఆవిష్కరించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని మంత్రి ఆనందం వ్యక్తం చేశారు.

**అభిమానులకు మంత్రి దిశానిర్దేశం:**

హీరోల పట్ల అభిమానులకు ఉండే ప్రేమను అర్థవంతమైన మార్గంలో మళ్లించాలని మంత్రి సూచించారు. అభిమానులు తమ అభిమాన నటులపై ఉన్న ఆరాధనను కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా, సేవా కార్యక్రమాల ద్వారా చాటుకోవాలని పిలుపునిచ్చారు. సమాజానికి ఉపయోగపడే, అణగారిన వర్గాలకు అండగా నిలిచే కార్యక్రమాలను అభిమాన సంఘాలు నిరంతరం కొనసాగించాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

### వైసీపీ నాయకులు, కార్యకర్తలకు బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి పిలుపు





**ప్యాపిలి, సెప్టెంబర్ 26 (సీమ కిరణం న్యూస్):** రాబోయే స్థానిక ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సమాయత్తం కావాలని వైసీపీ యువ నాయకులు బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యకర్తలు ఎలాంటి అధైర్యానికి లోనుకావాల్సిన అవసరం లేదని, ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్యాపిలిలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో శనివారం మండల నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణ, స్థానిక ఎన్నికలకు సన్నద్ధత తదితర అంశాలపై బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. అనంతరం కార్యకర్తలకు పార్టీ గుర్తింపు కార్డులు (ఐడీ కార్డులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీకి బలమని, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వందే భారత్ లోకో పైలట్లకు ప్రత్యేక శిక్షణ ఎక్కడ ఇస్తారో తెలుసా..?

# అక్కడ ట్రైనింగ్ అయితేనే డ్యూటీలోకి..



దేశంలో సెమీ హైస్పీడ్ రైళ్లుగా పిలుస్తున్న వందే భారత్ రైళ్లను నిర్వహించాలంటే అనుభవంతో పాటు నైపుణ్యం కలిగిన సిబ్బంది అవసరం. లోక్ పైలట్లతో పాటు ఇతర సిబ్బంది ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉండాల్సి ఉంటుంది. దీంతో వీరికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 79 వందే భారత్ రైళ్లను రైల్వేశాఖ నడుపుతోంది. అంతేకాకుండా ఒక వందే భారత్ స్లీపర్ రైలు కూడా సర్వీసులు అందిస్తోంది. రానున్న రోజుల్లో మరిన్ని వందే భారత్, వందే భారత్ స్లీపర్ రైళ్లను ప్రవేశపెట్టే అవకాశముంది. అయితే ఈ సెమీ హైస్పీడ్ రైళ్లను నిర్వహించాలంటే సమర్ధవంతమైన సిబ్బంది అవసరం. దీంతో వందే భారత్ రైలు నడిపే లోకో పైలట్ల నుంచి ఇతర సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అవసరం. ఆధునాతన వ్యవస్థలపై అవగాహనతో పాటు ఏవైనా సమస్యలు వస్తే వాటిని గుర్తించే నైపుణ్యం, వాటిని సరిదిద్దే సామర్థ్యం సిబ్బందికి అవసరం. దీంతో వందే భారత్ రైళ్లలో సేవలు అందించే సిబ్బందికి ప్రత్యేక ట్రైనింగ్ అందిస్తారు. అనుభవం కలిగిన సిబ్బందిని ఎంపిక చేసివారికి కొన్ని రోజుల పాటు ప్రత్యేక ట్రైనింగ్ ఇస్తారు. అనంతరం వందే భారత్ రైలు సర్వీసుల నిర్వహణకు వారిని ఉపయోగించుకుంటారు.

**ఐఐటీ ఖరగ్ పూర్‌లో ట్రైనింగ్**

వందే భారత్ రైళ్ల ఆపరేషనల్ సిబ్బందికి ఖరగ్ పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో ఉన్నతస్థాయి శిక్షణ అందిస్తున్నారు. ఇందుకోసం జమాల్‌పూర్‌లోని ఇండియన్ రైల్వేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (×=×వీజుజు)తో ఖరగ్‌పూర్ ఐఐటీ ఐదేళ్ల పాటు ఒప్పందం కుదర్చుకుంది. ఐఐటీ ఖరగ్‌పూర్‌కు చెందిన సెంటర్ ఫర్ రైల్వే రీసెర్చ్ (జ==) సమన్వయంతో ఈ ఒప్పందం కుదరగా.. వందే భారత్ సిబ్బందికి ప్రత్యేక రెసిడెన్షియల్ శిక్షణను అందిస్తారు. అధునాతన ట్రాక్షన్, ప్రొపల్షన్ వ్యవస్థలు, విద్యుత్ భద్రత, రైలు నియంత్రణ, రోలింగ్ స్టాక్ డయాగ్నోస్టిక్స్, కండిషన్ మానిటరింగ్, రిలయబిలిటీ ఇంజనీరింగ్, రీజెనరేటివ్ బ్రేకింగ్ వంటి అంశాలపై ట్రైనింగ్ ఉంటుంది.

**సిబ్బందికి అధునాతన శిక్షణ**

రాబోయే రోజుల్లో తీసుకురానున్న వందే భారత్ రైళ్లను నిర్వహించాలంటే అదనపు సిబ్బంది అవసరం. ఇక వందే భారత్ సరుకు రవాణా రైలు కూడా టెస్టింగ్ దశలో ఉంది. ఈ వ్యవస్థను నడిపించాలంటే నైపుణ్యం కలిగిన సిబ్బంది అవసరం. త్వరలో 260 వందే భారత్ రైలు సెట్లను రైల్వేశాఖ కొనుగోలు చేసేందుకు సిద్దమవుతోంది. వందే భారత్ సెట్లలో ఎలక్ట్రిక్ ట్రాక్షన్ మోటార్లతో అమర్చబడిన కోచ్‌లు ఉంటాయి. ప్రతి బోగీ మోటార్లు లేకుండానే తనతో పాటు మరో రెండు బోగీలకు శక్తిని అందించే సామర్థ్యం కలిగి ఉంటుంది. దీంతో ఈ రైళ్లను నడిపే లోక్ పైలెట్లు, ఆపరేటర్లకు ఉన్నత స్థాయి శిక్షణ తప్పనిసరి. దీంతో సమర్థంతమైన శిక్షణ అందించేందుకు ఐఐటీ ఖరగ్‌పూర్‌తో రైల్వేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఒప్పందం కుదర్చుకుంది. ఈ ఒప్పందం కీలకంగా మారనుంది.

# భూమి కొనేముందు.. ఈ నిజాలు తెలియకపోతే..నష్టపోతారు!

మీరు ఓ భూమిని కొనాలనుకుంటారు. కానీ అది ఏ రకం భూమో మీకు తెలియదు. ఎందుకంటే.. ఇప్పుడు 22ఏ రచ్చ నడుస్తోంది. దీంతో అది ప్రభుత్వ భూమా లేక.. మరో రకమైన ల్యాండా.. అది కొంటే ఏమైనా లిటిగేషన్ ఉంటుందా అన్న భయం, అనుమానం మిమ్మల్ని వెంటాడుతూ ఉంటాయి. అసలు భూములు ఎన్ని రకాలు.. వాటి పేర్లు ఏమిటి.. వాటిని ఎలా గుర్తించాలి అన్న విషయాలపై క్లారిటీ ఉంటే.. ఈ ఆందోళనే అక్కర్లేదు. ఎందుకంటే.. కొన్ని రకాల భూములకు మాత్రమే శాశ్వత హక్కులుంటాయి. కొన్నింటికి.. తాత్కాలిక హక్కులే ఉంటాయి. వీటిపై అందరికీ స్పష్టమైన అవగాహన కచ్చితంగా ఉండాలి. దీనివల్ల ఒక భూమిని కొనే ముందు.. అది ఏ రకమైన ల్యాండ్ అన్నది ముందు సమగ్రంగా పరిశీలించవచ్చు. అప్పుడే దానిపై కంప్లీట్ క్లారిటీ వస్తుంది. దీనివల్ల మోసపోయే అవకాశం ఉండదు. సో.. ల్యాండ్ లో ఏ ఏ రకాలు ఉంటాయో.. వాటిలో వేటి పై, ఏ మేరకు కొనుగోలుదారులకు హక్కులు ఉంటాయో చూద్దాం. ఫస్ట్.. పట్టా భూముల సంగతి చూద్దాం. ఇవి పూర్తిగా ప్రైవేటు యాజమాన్యం చేతుల్లో ఉంటాయి. వీటికి పట్టాదారు పాస్ పుస్తకం కూడా ఉంటుంది. ఈ భూములను అమ్ముకోవచ్చు. కొనుక్కోవచ్చు. అలాగే వారసత్వంగా ఇవ్వచ్చు. భూమిలో కొంత భాగాన్ని పంచవచ్చు. బహుమతిగా ఇవ్వచ్చు. దానం చేయవచ్చు. అలాగే జీపీఏ, ఏజీపీఏ పై భూమి యజమానికి అన్ని హక్కులూ ఉంటాయి. ఈ ల్యాండ్స్.. రెవెన్యూ రికార్డ్స్ లో 1-దీ రిజిస్టర్ లో నోట్ చేస్తారు. ఇక వక్ఫ్ బోర్డు పర్యవేక్షణలో ఉండే భూములను వక్ఫ్ భూములు అంటారు. వీటిని మసీదుల కోసం కేటాయిస్తారు. అలాగే దర్గాల కోసం, కబరస్థాన్ ల కోసం కూడా ఇస్తారు. ఇవన్నీ వక్ఫ్ బోర్డు పరిధిలోనే ఉంటాయి. దేవాదాయ భూముల గురించి చాలా మంది వినే ఉంటారు. వీటి పేరులోనే ఉంది.. ఇవి దేనికి ఉద్దేశించినవో. దేవాలయాల నిర్వహణ కోసం వీటిని ఉపయోగిస్తారు. అంటే దేవుళ్లు, గుడుల పేరుతో ఉండే ఈ భూములను పూర్తిగా వాటి కోసమే కేటాయిస్తారు. అసైన్డ్ భూమి గురించి చాలా మందికి తెలిసే ఉంటుంది. భూమి లేని వారికి, పేదవారికి సాగు చేసుకోవడానికి, అక్కడే నివసించడానికి ప్రభుత్వం ఇచ్చే భూమిని అసైన్డ్ భూమి అంటారు. కాకపోతే దీనిని అమ్మడానికి, కొనడానికి వీలుపడదు. 1977 పీవోటీ చట్టం ప్రకారం ఇది నిషేధం. అంటే కేవలం వారితో పాటు వారి వారసులు మాత్రమే అనుభవించడానికి హక్కు ఉంటుంది. భూదాన్ భూముల గురించి చూద్దాం. వీటినే గ్రామదాన్ భూములు అని కూడా అంటారు. అప్పట్లో భూదానోద్యమం సమయంలో చాలా మంది భూస్వాములు.. తమ భూములను స్వచ్ఛందంగా ఇచ్చారు. తరువాత దీనికి బోర్డును ఏర్పాటు చేశారు. దీని ద్వారా పేదవారికి కొంత భూమిని పంచిపెట్టారు. కానీ ఈ భూములన్నీ ప్రభుత్వం ఆధీనంలోనే ఉంటాయి. ఆచార్య వినోబాభావే చేపట్టిన భూదానోద్యమం ఫలితమిది అని చెప్పాలి. ల్యాండ్ సీలింగ్ చట్టం.. అంటే వ్యవసాయ భూముల పరిమితి చట్టం-1973 ద్వారా.. భూస్వాముల నుంచి కొంత భూమిని స్వాధీనం చేసుకున్నారు. వీటిని మిగులు భూములు, సర్‌ప్లస్ భూములు, సీలింగ్ భూములు అంటారు.

# పోస్టాఫీస్ స్కీముల్లో పెట్టుబడులు పెట్టేవారికి అలర్ట్.. ఈ నెల 30న కేంద్రం కీలక ప్రకటన..



కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే పొదుపు పథకాల్లో పెట్టుబడులు పెట్టేవారికి అలర్ట్. ఈ నెల 30వ తేదీన కేంద్ర ప్రభుత్వం నుంచి కీలక ప్రకటన రానుంది. కొత్త వడ్డీ రేట్లను సెప్టెంబర్ 30వ తేదీన కేంద్రం ప్రకటించేందుకు సిద్దమవుతోంది. దీంతో ఈ ప్రకటన కోసం పెట్టుబడిదారులు ఎదురుచూస్తున్నారు. దేశంలో కోట్లాది మంది కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే పొదుపు పథకాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, కిసాన్ వికాస్ పత్రతో పాటు పోస్టాఫీస్ పథకాల్లో డబ్బులు ఇన్వెస్ట్ చూస్తూ ఉంటారు. అయితే వడ్డీ రేట్లను ప్రతీ త్రైమాసికానికి కేంద్రం ప్రకటిస్తూ ఉంటుంది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి వడ్డీ రేట్లను సెప్టెంబర్ 30న ప్రకటించనుంది. దీంతో కొత్త వడ్డీ రేట్లపై పెట్టుబడిదారుల్లో ఆసక్తి నెలకొంది. వడ్డీ రేట్లను పెంచుతుందా..? లేదా తగ్గిస్తుందా? అనే దానిపై ఉత్కంఠ నెలకొంది. కేంద్రం కొన్నేళ్లుగా వడ్డీ రేట్లను సవరించడం లేదు. యథావిధిగా ఉంచుతూ నిర్ణయం తీసుకుంటుంది. దీంతో ఈ సారి కూడా అదే బాటలో నడుస్తుందా..? లేదా? అనేది చర్చనీయాంశంగా మారింది. కొత్త వడ్డీ రేట్ల గురించి పెట్టుబడిదారులు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ప్రతీ మూడు నెలలకు ఒకసారి చిన్న పొదుపు పథకాల వడ్డీ రేట్లను సమీక్షిస్తూ ఉంటుంది .2026 జూన్ 30న జులై-సెప్టెంబర్ త్రైమాసికానికి సంబంధించిన వడ్డీ రేట్లను ప్రకటించింది. ఇప్పుడు సెప్టెంబర్ 30న అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి వర్తించే వడ్డీ రేట్లను వెల్లడించనుంది. పోస్టాఫీస్ స్కీములతో పాటు పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన పథకాల్లో ఎక్కువమంది పెట్టుబడులు పెడుతూ ఉంటారు. అయితే వీటి వడ్డీ రేట్లను నిర్ణయించడంలో ప్రభుత్వ బాండ్ల రాబడులు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రభుత్వ సెక్యూరిటీల రాబడులను ఒక బెంచ్ మార్క్‌గా తీసుకుంటారు. ప్రభుత్వ బాండ్లలో పెరుగుదల నమోదువుతున్న క్రమంలో.. పొదుపు ఖాతాల వడ్డీ రేట్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై పెట్టుబడిదారులు ఎదురుచూస్తున్నారు. సెప్టెంబర్ 30న రానున్న ప్రకటన కోసం నిరీక్షిస్తున్నారు. స్మాల్ సేవింగ్ స్కీమ్స్ వడ్డీ రేట్లలో చిన్న మార్పు జరిగినా పెట్టుబడిదారులు ఎన్నో ఏళ్లుగా సంపాదిస్తున్న మొత్తం రాబడిపై ప్రభావం చూపుతుంది. కిసాన్ వికాస్ పత్రకు సంబంధించి వడ్డీ రేట్లతో పాటు మెచ్యూరిటీ కాలాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వ బాండ్ల రాబడులు పెరిగినంత మాత్రాన పొదుపు పథకాల వడ్డీ రేట్లను కేంద్రం పెంచుతుందనేది చెప్పలేం. తుది రేట్లను అంతిమంగా కేంద్రమే నిర్ణయిస్తుంది. ప్రభుత్వ పొదుపు పథకాల్లో పెట్టుబడులు పెట్టేవారికి ట్యాక్స్ మినహాయింపులు ఉంటాయి .దీంతో ట్యాక్స్ సేవింగ్స్ కోసం ఉద్యోగులు, వ్యాపారులు వీటిల్లో పెట్టుబడులు పెడుతూ ఉంటారు. అలాగే దీర్ఘకాలిక పెట్టుబడి, రిస్క్ లేని పెట్టుబడులు కోరుకునేవారు వీటిల్లో తమ డబ్బును ఇన్వెస్ట్ చేస్తూ ఉంటుంది. ఈ పెట్టుబడులకు ప్రభుత్వ హామీ ఉంటుంది.

# ఆదివారం ఏయే బ్యాంకులు తెరిచి ఉంటాయి..? ప్రైవేట్ బ్యాంకులు ఉండవా..?




సెప్టెంబర్ 27న బ్యాంకులు తెరిచి ఉండనున్నాయి. ఆదివారం అయినప్పటికీ బ్యాంకులు ఓపెన్ కానున్నాయి. సాధారణంగా ఆర్బీఐ హాలీడే క్యాలెండర్ ప్రకారం ఆదివారం బ్యాంకులకు సెలవు. కానీ 28 నుంచి 30 వరకు బ్యాంకులు సమ్మె కారణంగా మూతపడనున్నాయి. దీంతో రేపు బ్యాంకులు తెరిచి ఉంచనున్నారు. బ్యాంకింగ్ ఖాతాదారులకు భారీ ఊరట. సెప్టెంబర్ 27వ తేదీన ఆదివారం బ్యాంకులు మూతపడనున్నాయి. సెప్టెంబర్ 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు వరుసగా మూడు రోజుల పాటు బ్యాంకు ఉద్యోగ సంఘాలు సమ్మెకు దిగనున్నాయి. దీంతో ఆ మూడు రోజుల పాటు బ్యాంక్ సేవలకు అంతరాయం కలగనుంది. దీని వల్ల బ్యాంక్ ఖాతాదారులు సేవలను పొందటంలో ఇబ్బందులు ఎదుర్కొనున్నారు. ఈ క్రమంలో ఆదివారం బ్యాంకులు తెరిచి ఉంచాలని కేంద్ర ఆర్థిక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఆర్బీఐ కూడా ఆర్డర్స్ పాస్ చేసింది. వరుసగా మూడు రోజుల పాటు బ్యాంక్ బ్రాంచ్‌లు మూసివేసే అవకాశం ఉన్న క్రమంలో వినియోగదారులు ముఖ్యమైన బ్యాంకింగ్ పనులు పూర్తి చేసుకునేందుకు ఆదివారం తెరిచి ఉంచాలని ఆర్బీఐ ఆదేశించింది.

**ఆదివారం బ్యాంకులు ఓపెన్**

ఆదివారం తెరకపోతే వరుసగా ఐదు రోజుల పాటు బ్యాంకులు మూతపడి ఉండేవి. సెప్టెంబర్ 26వ తేదీన నాలుగో శనివారం సందర్భంగా బ్యాంకులు మూతపడ్డాయి. 28 నుంచి 30 వరకు సమ్మె కారణంగా ప్రభావితం కానున్నాయి. ఇక ఆదివారం కూడా సాధారణ సెలవు కావడంతో బ్యాంకులు వరుసగా ఐదు రోజుల పాటు మూతపడేవి. కానీ ఆర్థికశాఖ ఆదేశాలతో ఆదివారం బ్యాంకులు తెరిచి ఉంచనుండటంతో మధ్యలో ఒకరోజు ఊరట కలిగింది. ఆదివారం ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు యథావిధిగా కార్యకలాపాలు కొనసాగించాలని ఆర్బీఐ నుంచి ఆదేశాలు వచ్చాయి. దీంతో బ్యాంకులు రేపు తెరిచి ఉంచనుండగా.. ఆ తర్వాత మూడు రోజుల పాటు ఉండవు. దీంతో బ్రాంచ్‌లతో అవసరం ఉన్నవారు ముందుగానే తమ పనులు పూర్తి చేసుకోవడం మంచిది.

**ఏయే బ్యాంకులు తెరిచి ఉంటాయి..?**

ఎస్బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్, భారతీయ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో పాటు గ్రామీణ బ్యాంకులు తెరిచి ఉంటాయి. ఈ కార్యాలయాలతో పాటు ఏటీఎం అనుసంధానిత శాఖలు, కరెన్సీ చెస్ట్‌లు, ఇతర బ్యాంకింగ్ సదుపాయాలు పనిచేస్తాయి. ఇక ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు కూడా తెరిచే ఉంటాయి. ప్రైవేట్ బ్యాంకులు మాత్రమే ఆదివారం మూతపడతాయి. సమ్మెకు ముందే ముఖ్యమైన లావాదేవీలను పూర్తి చేసుకోవాలని బ్యాంకులు సూచిస్తున్నాయి. సమ్మె రోజుల్లో ఏటీఎంలు, ఇంటర్నెట్, మొబైల్, యూపీఐ బ్యాంకింగ్ వంటి సేవలు ఉపయోగించుకోవాలని సూచిస్తున్నాయి. కాగా వారానికి ఐదు రోజుల పనిదినాలను అమలు చేయాలని కోరుతూ బ్యాంక్ ఉద్యోగులు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం దిగిరాకపోతే వచ్చే నెల నుంచి నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# గోల్డ్ లోన్ చెల్లించినా మీ బంగారాన్ని బ్యాంక్ తిరిగి ఇవ్వడం లేదా..? ఈ రూల్స్ తెలుసుకోండి..

బంగారం రుణం చెల్లించినా.. బ్యాంక్ మీరు తాకట్టు పెట్టిన బంగారాన్ని ఇవ్వడం లేదా.. అయితే మీరు ఏం చేయాలి. కొన్నిసార్లు బ్యాంకులు బంగారాన్ని తమ వద్దే ఉంచుకోవచ్చు. దీంతో మీరు గోల్డ్ లోన్ తీసుకునేముందు నియమ, నిబంధనల గురించి కచ్చితంగా తెలుసుకోవాలి. తక్కువ వడ్డీ రేటుతో పాటు బంగారం ధరలు గత రెండేళ్ల కాలంలో పెరగడంతో ఎక్కువ లోన్ వస్తుందనే కారణంతో గోల్డ్ లోన్ ఎక్కువమంది తీసుకుంటారు. ఈ లోన్‌కు డాక్యుమెంటేషన్ ప్రాసెస్ తక్కువ ఉండటంతో పాటు వేగంగా మంజూరవుతుంది. బంగారు తాకట్టు పెట్టి గంటలోనే లోన్ పొందవచ్చు. బంగారాన్ని పూచీకత్తుగా పెడతారు గనుక సులువుగా బ్యాంకులు లోన్ మంజూరు చేస్తాయి. సిబిల్ స్కోర్‌తో సంబంధం లేకండా ఈ రుణం మంజూరు చేస్తారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో నగదు అవసరమైనప్పుడు గోల్డ్ లోన్ వైపు అందరూ మొగ్గు చూపుతారు. పర్సనల్ లోన్ కంటే వీటి వడ్డీ రేట్లు చాలా తక్కువగా ఉంటాయి. బ్యాంక్‌ను బట్టి వడ్డీ రేట్లు మారుతూ ఉంటాయి. బ్యాంక్ నుంచి తీసుకున్న రుణం వడ్డీతో సహా చెల్లించగానే బ్యాంకులు మీరు తాకట్టులో పెట్టిన బంగారాన్ని ఇచ్చేస్తాయని చాలామంది భావిస్తారు. కానీ కొన్నిసార్లు బ్యాంకులు తిరిగి ఇవ్వవు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మీ బంగారాన్ని బ్యాంకులకు తమ వద్దే ఉంచుకునే హక్కు ఉంటుంది. రుణ ఒప్పందం, ఇతర బకాయిల ఆధారంగా బ్యాంకులు తిరిగి ఇచ్చేందుకు నిరాకరిస్తాయి.

# సెబీ చీఫ్ బుచ్ రాజీనామా చేయాలి ఉద్యోగుల నిరసన

## సెబీ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగుల నిరసనలు



క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ ప్రధాన కార్యాలయంలో గురువారం ఉద్యోగులు నిరసనల బాట పట్టారు. అవినీతి ఆరోపణల్ని ఎదుర్కొంటున్న సెబీ చీఫ్ మాధబీ పురి బుచ్ రాజీనామాను కోరుతూ ఇక్కడి బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోగల హెడ్ ఆఫీస్ ఎదుట పెద్ద ఎత్తున మౌన ప్రదర్శన ఇచ్చారు. బుచ్‌తోపాటు ఈ వ్యవహారంలో ఉన్న ఇతర అధికారుల కార్యాలయాల ముందూ నిరసనల్ని వ్యక్తం చేశారు. ఇందులో 200 మందికిపైగా పాల్గొన్నట్టు అంచనా.వీరిలో ఎవరూ మీడియా ముందు మాట్లాడలేదు. కానీ బుధవారం సెబీ విడుదల చేసి పత్రికా ప్రకటనను ఉపసంహరించుకోవాలని, సెబీ చీఫ్ రాజీనామా చేయాలని నినదించారు. సుమారు గంటన్నరపాటు ఈ నిరసనలు కొనసాగాయి. నిజానికి గతంలోనూ ఇదే తరహాలో సెబీ ప్రధాన కేంద్రం వద్ద ఆందోళనలు జరిగాయి. అయితే వాటికి, ఉద్యోగులకు ఎలాంటి సంబంధం లేదని అక్కడి ఉన్నతాధికారులు కొట్టిపారేశారు. ఆ నేపథ్యంలో తాజా ఉద్యోగుల నిరసన మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది.అదానీ గ్రూప్ వ్యవహారంలో బుచ్ పాత్ర కూడా ఉందని, విదేశాల్లోని కొన్ని సంస్థల్లో ఆమెకు, ఆమె భర్తకు వాటాలున్నాయని అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ బయటపెట్టింది. అప్పట్నుంచి బుచ్ వార్తల్లో నిలుస్తున్నారు. ఈ క్రమంలోనే ఆగస్టు 6న కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు సెబీలో దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయని, ఉన్నతాధికారుల తీరు అస్సలు బాగాలేదంటూ దాదాపు 500 మంది ఉద్యోగులు లేఖ రాశారు. దీనిపై మీడియాలో వార్తలు రావడంతో సెబీ ఓ పత్రికా ప్రకటనను విడుదల చేస్తూ అంతా ఉట్టిదేనంటూ కొట్టిపారేసింది. ఇది ఉద్యోగులకు మరింత ఆగ్రహాన్ని తెచ్చిపెట్టింది.

### సహారా రూ.1,000 కోట్లు కట్టాలి

సహారా గ్రూప్.. ఓ ప్రత్యేక ఎస్క్రో ఖాతాలో 15 రోజుల్లోగా రూ.1,000 కోట్లను డిపాజిట్ చేయాలని సుప్రీం కోర్టు గురువారం ఆదేశించింది. అలాగే రూ.10,000 కోట్ల డిపాజిట్ కోసం ముంబైలోని వార్సోవా వద్దనున్న భూమి అభివృద్ధికి జాయింట్ వెంచర్ ఏర్పాటుకు అనుమతించింది.

# స్వచ్ఛభారత్‌తో మెరుగైన ప్రజారోగ్యం


**శిశు మరణాలు భారీగా తగ్గాయి: మోదీ**




స్వచ్ఛభారత్ మిషన్‌తో పరిశుద్ధ భారత్ కల సాకారమవుతోందని.. ప్రజారోగ్యం మెరుగవుతోందని ప్ర?ధాని నరేంద్ర మోదీ అన్నారు. కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మించడంతో నవజాత శిశు, పిల్లల మరణాలు భారీగా తగ్గాయని చెప్పారు. ఈ విషయాన్ని తాజాగా ఓ అధ్యయనం వెల్లడించిందని.. తనకు ఎంతో సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. 'ప్రజారోగ్యాన్ని కాపాడటంలో స్వచ్ఛ, సురక్షితమైన పారిశుధ్యమే కీలకం. భారత్ ఇందులో ముందున్నందుకు సంతోషంగా ఉంది' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.స్వచ్ఛభారత్ కారణంగా భారత్‌లో శిశు మరణాలు తగ్గాయంటూ 'నేచర్' అనే బ్రిటిష్ జర్నల్ ప్రచురించిన కథనాన్ని ఆయన పంచుకున్నారు. అమెరికాలోని ఇంటర్నేషనల్ ఫుడ్ పాలసీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. 2014లో చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా దేశమంతటా మరుగుదొడ్ల నిర్మాణం అనూహ్యంగా పెరిగిందని.. దీంతో ఏటా 60 వేల నుంచి 70 వేల నవజాత శిశు, పిల్లల మరణాలు తగ్గాయని వారు వెల్లడించారు. మెరుగైన పారిశుధ్యంతో 5-30 శాతం వరకు పిల్లల మరణాలు రేటును తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు.

# అఘాడీలో లుకలుకలు

**రాహుల్ సభకు ఉద్ధవ్ డుమ్మా**



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మహారాష్ట్ర పర్యటనలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలకు శివసేన(యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ థాకరే డుమ్మా కొట్టారు. సాంగ్లిలో రాహుల్ నిర్వహించిన బహిరంగ సభకు కూడా ఉద్ధవ్ గైర్హాజరయ్యారు. ఒకరోజు పర్యటనలో భాగంగా రాహుల్ ఇటీవల కన్నుమూసిన నాందేడ్ ఎంపీ వసంత్ చవాన్ కుటుంబ సభ్యులను తొలుత పరామర్శించారు. ఆ తర్వాత సాంగ్లీలో మాజీ మంత్రి పతంగ్ రావ్ కదం విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాంగ్లీలో నిర్వహించిన బహిరంగ సభలో రాహుల్ ప్రసంగించారు. సభకు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ సహా పలువురు కాంగ్రె స్ నేతలు హాజరయ్యారు.అయితే కార్యక్రమానికి హాజరుకాలేనని గతవారమే ఉద్ధవ్ చెప్పారని పతంగ్ రావ్ కదం తనయుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే విశ్వజిత్ కదం చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల వేళ జరిగిన ఈ సభకు ఉద్ధవ్‌తో పాటు ఆయన పార్టీ నేతలెవ్వరూ హాజరుకాకపోవడం చర్చనీయాంశమైంది. నవంబరు 2019 నుంచి 2022 జూన్ వరకూ శివసేన(యూబీ టీ), ఎన్సీపీ (ఎస్పీ), కాంగ్రెస్ సంయుక్తంగా మహావికాస్ అఘాడిగా ఏర్పడి మహారాష్ట్రలో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మరోవైపు త్వరలో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో కూట మి తరపున సీఎం అభ్యర్థి ఎవరనేది తేల్చాలని ఉద్ధవ్ పట్టుబడుతున్న నేపథ్యంలో ఆయన గైర్హాజరు చర్చనీయాంశమైంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## 151 పాయింట్లు పతనమైన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం వరుసగా రెండోరోజు నష్టాల్లో ముగిశాయి. భారీ అమ్మకాల తర్వాత ఆసియా మార్కెట్లు గురువారం లాభాల్లో మొదలయ్యాయి. ఆ తర్వాత కొద్దిసేపటికి మార్కెట్లు ఒక్కసారిగా నష్టాల్లోకి జారుకున్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 82,469.79 నష్టాల్లో మొదలైంది. ఈ క్రమంలో సెన్సెక్స్ 82,617.49 పాయింట్ల గరిష్ఠానికి చేరుకోగా.. ఇంట్రాడేలో 82,130.44 పాయింట్ల కనిష్ఠానికి పతనమైంది. చివరకు 151.48 పాయింట్ల నష్టంతో 82,201.16 వద్ద ముగిసింది.నిఫ్టీ 53.60 పాయింట్ల నష్టపోయి.. 25,145.10 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,185 షేర్లు పెరగ్గా.. మరో 1,585 షేర్లు పతనమ్యాయి. మరో 99 మాత్రం మారలేదు. నిఫ్టీలో టైటాన్ కంపెనీ, ఎల్‌టీఐఎండ్‌ట్రీ, విప్రో, బీపీసీఎల్, ఐటీసీ లాభాల్లో ముగిశాయి. కోల్ ఇండియా, బ్రిటానియా ఇండస్ట్రీస్, సిప్లా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ నష్టపోయాయి. క్యాపిటల్ గూడ్స్, పవర్, ఆయిల్, గ్యాస్, రియాల్టీలో అమ్మకాలు.. మెటల్, ఐటీ, టెలికాం మరియు మీడియాలో కొనుగోళ్లు కనిపించాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం వృద్ధిని నమోదు చేశాయి.

## వాటాదారులకు 1:1

# బోనస్ షేర్లు ఆమోదించిన రిలయన్స్ బోర్డు




వాటాదారులకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) వినాయక చవితి పండుగ కానుకను అందించింది. 1:1 బోనస్ షేర్ల జారీకి ఆ సంస్థ బోర్డు గురువారం ఆమోదం తెలిపింది. ఈ మేరకు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో రిలయన్స్ పేర్కొన్నది. ప్రస్తుతం షేర్‌హోల్డర్ల వద్ద ఉన్న రూ.10 విలువైన ప్రతీ ఫుల్ పెయిడ్-అప్ ఈక్విటీ షేర్‌కు సమాన విలువలో మరో ఫుల్లీ పెయిడ్-అప్ ఈక్విటీ షేర్‌ను ఉచితంగా ఇచ్చేందుకు తమ కంపెనీ బోర్డు సిఫార్సు చేసినట్టు బిలియనీర్ ముకేశ్ అంబానీ నేతృత్వంలోని ఆర్ఐఎల్ ప్రకటించింది. ప్రస్తుతం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ)లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ విలువ రూ.2,987.15 వద్ద ముగిసింది. బుధవారం ముగింపుతో పోల్చితే 1.41 శాతం దిగజారింది.

### ఏడేండ్ల తర్వాత..

రిలయన్స్ ఇన్వెస్టర్లకు ఇలా 1:1 నిష్పత్తిలో బోనస్ షేర్లు దక్కడం గడిచిన ఏడేండ్లలో ఇదే తొలిసారి. ఇంతకుముందు 2017 సెప్టెంబర్‌లో ఇలాగే 1:1 బోనస్ షేర్లను కంపెనీ ఇష్యూ చేసింది. నాడు కంపెనీ షేర్ ధర దాదాపు రూ.700లుగా ఉన్నది. అంతకుముందు 2009-10లో వాటాదారులకు 1:1 బోనస్ షేర్లు దక్కాయి. అయితే తొలి బోనస్ 1980-81లో జారీ అయ్యింది. 3:5 నిష్పత్తిలో ఇచ్చారు.ఆ తర్వాత 1983-84లో 6:10తో ప్రకటించారు. 1:1 నిష్పత్తిలో మాత్రం తొలిసారి 1997-98లో జారీ చేశారు. మొత్తంగా రిలయన్స్ ఐపీవో దగ్గర్నుంచి ఇన్వెస్టర్లకు ఇది 6వ బోనస్. ప్రస్తుతం దేశీయ అతిపెద్ద కంపెనీగా రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఉన్న విషయం తెలిసిందే.నిజానికి ఇటీవల నిర్వహించిన కంపెనీ వార్షిక సాధారణ సమావేశంలోనే ఈ 1:1 బోనస్ షేర్ల జారీ ప్రకటన అధికారికంగా వెలువడింది. అయితే తాజాగా జరిగిన బోర్డు సమావేశంలో దానికి ఆమోదముద్ర పడింది. కాగా, ఈ బోనస్ షేర్ల జారీ కోసం రికార్డు తేదీని త్వరలో ప్రకటించనున్నారు. ఇదిలావుంటే కంపెనీ ఆథరైజ్డ్ షేర్ క్యాపిటల్‌ను రూ.15,000 కోట్ల నుంచి రూ.50,000 కోట్లకు పెంచుకోవడానికి కూడా కంపెనీ బోర్డు ఈ సందర్భంగా అనుమతిచ్చింది. దీంతో షేర్‌హోల్డర్ల అనుమతిని సంస్థ కోరుతున్నది.

# విద్యుత్ సర్‌చార్జీలతో పరిశ్రమలు విలవిల..!

## ఆందోళనలో పారిశ్రామిక వర్గాలు..!

- ఒక్కో యూనిట్‌పై రూ.1.40 భారం
- బకాయిలపై 18 శాతం వడ్డీ వసూలు
- ఇలాగైతే నడపలేమంటున్న ఇండస్ట్రీ వర్గాలు





రాష్ట్రంలో విద్యుత్తు దెబ్బకు పరిశ్రమలు విలవిల్లాడుతున్నాయి. సర్‌చార్జ్‌ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఇష్టమున్నట్లు వడ్డిస్తుండటంతో పారిశ్రామిక వర్గాలు ఆందోళన చెందుతున్నారు. ఓపెన్ యాక్సెస్ విద్యుత్తుపై అదనపు సర్‌చార్జ్ పేరుతో ఒక్కో యూనిట్‌కు రూ.1.40 వసూలు చేస్తున్నారు. ఇక బకాయిలపై కాంపౌండింగ్ ఇంట్రెస్ట్ పేరుతో 18 శాతం వడ్డీని ముక్కుపిండి వసూలు చేస్తుండటంతో పరిశ్రమవర్గాలు లబోదిబోమంటున్నాయి. పరిశ్రమలు ప్రభుత్వ సంస్థల నుంచే కాకుండా ప్రైవేటు కంపెనీల నుంచి ఓపెన్ యాక్సెస్ పద్ధతిలో విద్యుత్తు కొనుగోలు చేయడం ఆనవాయితీగా వస్తున్నది. ప్రస్తుతం ఓపెన్ యాక్సెస్ పద్ధతిపై నిషేధం ఉండగా, ఇప్పటికే ఈ విధానంలో విద్యుత్తును కొనుగోలు చేస్తున్న పరిశ్రమల నుంచి సర్‌చార్జ్‌తోపాటు స్టాండర్డ్ అడిషనల్ సర్‌చార్జ్ పేరుతో అదనంగా ఒక్కో యూనిట్‌పై రూ.1.40 చొప్పున వసూలు చేస్తున్నారు.ఇది పరిశ్రమలకు తలకుమించిన భారంగా మారింది. ఓపెన్ యాక్సెస్ విద్యుత్తు కొనుగోలుపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలని, అదనపు సర్‌చార్జిని ఎత్తివేయాలని పరిశ్రమవర్గాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. వివిధ కారణాలతో మూతపడిన పరిశ్రమల విద్యుత్తు బకాయిలు భారీగా పేరుకుపోయాయి. ఆ బకాయిలపై 18 శాతం వడ్డీ భారాన్ని మోపుతున్నారు. నష్టాలతో మూతపడిన చాలా పరిశ్రమలు ఇప్పుడు మళ్లీ ప్రారంభించుకునేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ ముందుగా తమ బకాయిలు తీర్చాలని విద్యుత్తు సంస్థలు పట్టుబడుతున్నాయి. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పద్ధతిని ప్రవేశపెట్టి విద్యుత్తు బకాయిలను పరిష్కరించాలని పరిశ్రమ వర్గాలు కోరుతున్నాయి.

### విద్యుదుత్పత్తికి అనుమతించండి

ఐఎస్‌టీఎస్(ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టం) పథకం కింద కేంద్రం రూఫ్‌టాప్ సోలార్ ఎనర్జీకి భారీగా రాయితీలు అందిస్తున్నది. అయితే మన రాష్ట్రంలో రూఫ్‌టాప్ విద్యుత్తును ఒక మెగావాట్ సామర్థ్యం వరకు మాత్రమే అనుమతిస్తున్నారు. కాగా, దీన్ని ఐదు మెగావాట్ల సామర్థ్యానికి పెంచుకునేందుకు వీలుగా తమకు నిరభ్యంతర ధృవపత్రం(ఎన్‌ఓసీ) ఇవ్వాలని పరిశ్రమాధిపతులు కోరుతున్నారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఏపెన్ యాక్సిస్ గ్రీన్ పాలసీకి సంబంధించి మార్గదర్శకాలు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తిచేస్తున్నారు.అలాగే, పరిశ్రమల్లో బాయిలర్ల ద్వారా విడుదలయ్యే వేడి వాయువుల (డబ్ల్యూహెచ్‌ఆర్‌బీ-వేస్ట్ హీట్ రికవరీ బాయిలర్స్)నుంచి విద్యుత్తు తయారుచేసుకునే అవకాశం కూడా కల్పించాలని వారు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ వాయువులను చల్లార్చి గాలిలోకి వదలాల్సి వస్తున్నదని, దీనివల్ల అదనంగా నిర్వహణ భారం పడుతున్నదని చెబుతున్నారు. తమకు అనుమతిస్తే ఎవరి పరిశ్రమలో వారు కొంతమేరకు విద్యుత్తును ఉత్పత్తి చేసుకునే వీలు కలుగుతుందని అంటున్నారు. విద్యుత్తుకు సంబంధించి వివిధ సమస్యలపై ఇటీవల తాము టీజీ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీకి వినతిపత్రం సమర్పించినట్టు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. తమ వినతులు పరిష్కరించకుంటే మునుముందు పరిశ్రమలు కొనసాగించడం మరింత కష్టమవుతుందని వారు వివరించారు.

# ఫార్మా విలేజీల్లేవ్.. క్లస్టర్లే!..

## 1,000-2,000 ఎకరాల్లో ఏర్పాటుకు ప్రభుత్వ యోచన



### భూములు ఇచ్చేందుకు స్థానికులు ససేమిరా..

ఫార్మాసిటీ స్థానంలోనే ఫార్మా క్లస్టర్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. సుమారు 1,000 నుంచి 2,000 ఎకరాల స్థలంలో ఈ క్లస్టర్‌ను ఏర్పాటు చేసేయోచనలో సర్కార్ ఉన్నది. ఇందుకు సంబంధించి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. సుమారు రూ. లక్ష కోట్ల పెట్టుబడితో 10 ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ ఫార్మా విలేజ్‌లను ఏర్పాటు చేస్తామని ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన బయోఏషియా-2024 సదస్సు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం విదితమే. ముందుగా వికారాబాద్, మెదక్, నల్గొండలలో ఈ విలేజ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు, ఒక్కో విలేజ్‌ను వెయ్యి నుంచి రెండు వేల ఎకరాల్లో ఉంటుందని ఆయన తెలిపారు.అయితే ఈ మూడు జిల్లాల్లో ఒకేచోట 1000ఎకరాల భూమి అందుబాటులో లేదని కలెక్టర్లు తేల్చిచెప్పడంతో రాష్ట్ర సర్కార్ దీనిపై పునరాలోచనలో పడినట్లు తెలుస్తున్నది. కానీ ఎలాగైన వికారాబాద్‌లో ల్యాండ్ పూలింగ్ పద్ధతిలోనైనా ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది. అయితే, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లడం ఆలస్యం కావడం, భూములు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇచ్చేదిలేదని స్థానికులు తేల్చిచెప్పడంతోపాటు వారిని చుట్టుముట్టి ఆందోళన నిర్వహించారు. అయినప్పటికీ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.ఫార్మాసిటీ కోసం గతంలో వచ్చిన దరఖాస్తులు పెద్ద సంఖ్యలో పెండింగ్‌లో ఉండటంతో ఆయా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అవసరమైతే 2,000 ఎకరాల వరకైనా ఫార్మా క్లస్టర్‌ను అభివృద్ధి చేయాలనుకుంటున్నారు. అయితే, గతంలో ప్రతిపాదిత ఫార్మాసిటీలో అన్ని రకాల ఔషధ పరిశ్రమల ఏర్పాటునకు వెసులుబాటు కల్పించాలని నిర్ణయించగా, తాజాగా ప్రతిపాదిత ఫార్మా క్లస్టర్‌లో కాలుష్యం కలిగించే బల్క్‌డ్రగ్ పరిశ్రమలను మినహాయించాలని నిర్ణయించారు.ఫార్మారంగంలో తెలంగాణ రాష్ట్రానికి, ముఖ్యంగా హైదరాబాద్‌కు ఉన్న ప్రత్యేకతను సుస్థిరం చేసే విధంగా గత బీఆర్ఎస్ సర్కారు రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో సుమారు 14,029ఎకరాల్లో ఫార్మాసిటీ ఏర్పాటునకు ప్రతిపాదించినది తెలిసిందే. మొదటి దశలో 8,900ఎకరాల్లో ఔషధ పరిశ్రమల ఏర్పాటునకు అవసరమైన ప్రణాళికలను కూడా గత ప్రభుత్వం సిద్ధం చేసింది.

# దిగొస్తున్న పసిడి మీ నగరంలో ఇవాళ బంగారం ధరలు ఎంతంటే




కొంత కాలంగా స్వల్పంగా తగ్గుతూ వస్తున్న బంగారం ధరలు శుక్రవారం కూడా స్వల్పంగా తగ్గాయి. వారం రోజులుగా బంగారం ధరలో పెరుగుదల కనిపించడం లేదు. ఇవాళ బంగారం ధరలు రూ.100 మేర తగ్గాయి.ఈ ఏడాది భారత్‌లో బంగారం వినియోగం భారీగా పెరిగే అవకాశం ఉందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ అంచనా వేస్తున్నందున.. ధరలు అమాంతం పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. కాబట్టి.. గోల్డ్ కొనేవారికి ఇప్పుడే మంచి అవకాశం.దేశంలోని వివిధ ప్రాంతాలతోపాటు, తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.కోల్‌కతాలో10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,680గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,750 వద్ద ఉంది.దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగార ధర రూ. 66,830కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,900 వద్ద కొనసాగుతోంది.చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,680గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,750 వద్ద కొనసాగుతోంది.ముంబయిలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,680గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ. 72,750వద్ద ట్రేడవుతోంది.తెలుగు రాష్ట్రాలు..తెలుగు రాష్ట్రాల్లోనూ బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లో శుక్రవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,680గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,750గా ఉంది. విజయవాడలో కూడా 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,680, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,750గా ఉంది. విశాఖపట్నం సహా ఏపీలోని ప్రధాన నగరాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి.వెండి ధరలు...ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 85,800గా ఉండగా.. కోల్‌కతాలో రూ. 84,900, బెంగళూరులో రూ. 82,800 వద్ద ట్రేడవుతోంది. హైదరాబాద్, విశాఖ, విజయవాడలో కిలో వెండి ధర అత్యధికంగా రూ. 89,900 గా ఉంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com